ప్రజావాణి దరఖాస్తులకు ప్రాధాన్యం

కలెక్టర్‌కు వినతి పత్రాలు అందజేస్తున్న ప్రజలు

పెద్దపల్లి, సెప్టెంబరు23: ప్రజావాణి దరఖాస్తులకు ప్రాధాన్యం ఇవ్వాలని కలెక్టర్ కోయ శ్రీహర్ష అన్నారు. జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జేఅరుణశ్రీ తో కలిసి కలెక్టర్ ఫిర్యాదులు స్వీకరించారు. ప్రజావాణికి 27 దరఖాస్తులు వచ్చినట్లు కలెక్టర్ వెల్లడించారు. కార్యక్రమంలో జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

కాంపౌండ్ వాల్ నిర్మాణ పనులు ప్రారంభం

మంథని, సెప్టెంబర్ 23: పట్టణ శివారులో ఉన్న మాతా శిశు సంరక్షణ ఆరోగ్య కేంద్రంలో కాంపౌండ్ వాల్ నిర్మాణ పనులను మున్సిపల్ ఛైర్ పర్సన్ పెండ్రి రమాసురేశ్ రెడ్డి సోమవారం ప్రారంభించారు. దవాఖానకు వచ్చే రోగులు, గర్భిణులకు ఇబ్బందులు కలగవద్దనే ఉద్దేశంతో కాంపౌండ్ వాల్ నిర్మాణాన్ని చేపట్టినట్లు తెలిపారు.

ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజానికానికి తెలియజేయునది ఏమనగా, Sri Reguchettu Shiva Kumar, S/o. Mallesham, Age 32 yrs, Occ: Business, H.No. 2-1-172/1, Pragathi nagar, Peddapalli-505172, Au that part and parcel of open plot no-8, in Sy No. 302/B, an extent of 223.33 Sq.yards, eq. to 186.72 Sq.meters, Bounded by:

North: Plot No. 7 of K. Murali
South: Plot No. 9
East: 18 Feet wide Road
West: open land of Peddapally Shivar

కల దానిని యజమాని అయి ఉండి సంపూర్ణ స్వాదీనములో ఉండి నాక్లయింట్ మెస్సర్స్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ బ్రాంచ్ పెద్దపల్లి వారి వద్ద తనఖా పెట్టుచున్నారు. కావున ఎవరికైనా ఎలాంటి హక్కులు కానీ ఆక్షేపణలు కానీ ఉన్న యెడల ఈ ప్రకటన వెలువడిన (7) రోజుల లోపల ఈ క్రింది చిరునామాకు తెలియజేయగలరు.

ఇట్లు: Sd/- పిన్నింటి అశోక్, అడ్వకేట్,
ఇ.నెం.3-7-852/1.వావిలాలపల్లి,కరీంనగర్ సెల్: 9849331558

ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజానికానికి తెలియజేయునది ఏమనగా, శ్రీమతి పెరము సుజాత, భర్త. బాబు రావ్, వయస్సు: 43 సం||లు, వృత్తి: బిజినెస్, ఇంటి నెం. 1-2-14/4, SRSP కెనాల్, మం & జిల్లా: పెద్దపల్లి-505172, పెద్దపల్లి మున్సిపాలిటి కోడ్ నెంబర్ 2016012 క్రిష్టియన్ మిషన్ స్కూల్ రోడ్, ఇంటిరియల్ యందలి సర్వే 658 ప్లాటు నెంబరు 69 (భాగము) విస్తీర్ణం 120.00 చ.గలు సరియగు 100.33 చ.మీటర్లు, ఇల్లు నెం. 4-3-216/17/J కు ప్రక్కన గల ఖాళీ స్థలమునకు ప్లాన్ జతపరిచిన ప్రకారం హద్దులు లో కల ఈ హద్దులు.

ఉత్తరం : ఎస్ జ్యోతి గారి ఖాళీస్థలము (ప్లాట్ నెం. 69 భాగము)
దక్షిణం : ఇనాయత్ అలీ ఖాళీస్థలం (ప్లాట్ నెం. 68 భాగము)
తూర్పు : 24 ఫీట్ల వెడల్పు గల దారి
పడమర : ఎం. శ్రీనివాస్ ఖాళీస్థలం (ప్లాట్ నెం. 64 భాగము)

కల దానిని యజమాని అయి ఉండి సంపూర్ణ స్వాదీనములో ఉండి నాక్లయింట్ మెస్సర్స్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ బ్రాంచ్ పెద్దపల్లి వారి వద్ద తనఖా పెట్టుచున్నారు. కావున ఎవరికైనా ఎలాంటి హక్కులు కానీ ఆక్షేపణలు కానీ ఉన్న యెడల ఈ ప్రకటన వెలువడిన (7) రోజుల లోపల ఈ క్రింది చిరునామాకు తెలియజేయగలరు.

ఇట్లు: Sd/- పిన్నింటి అశోక్, అడ్వకేట్,
ఇ.నెం.3-7-852/1.వావిలాలపల్లి,కరీంనగర్ సెల్: 9849331558

నమస్తే తెలంగాణ CLASSIFIED

VEHICLE FOR SALE
★MARUTHI SWIFT vxi-2021 Model. Accidental Vehicle. Vehicle No: TS02FH1692, Contact: INDUSIND Bank. Cell: 99593 45748.
NTK-000

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 9182 777 571
9182 777 189

30న ఆర్పీఐ ఆవిర్భావ సభ

ధర్మారం,సెప్టెంబర్23: రిపబ్లిక్ పార్టీ ఆఫ్ ఇండియా (ఆర్‌పీఐ) 68 వ ఆవిర్భావ సభను ఈ నెల 30న హైదరాబాద్ బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్‌లో నిర్వహించనున్నట్లు ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కుతాడి శివరాజ్ తెలిపారు. ధర్మారంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఆవిర్భావ సభ కరపత్రాలను సోమవారం చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు కారుకూరి శ్రీనివాస్, పార్టీ మహిళా విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు మొగురం మిరియా, పీడీఎస్‌యూ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు అంగిడి కుమార్, నాయకులు మొగిలి సతీష్, గోగర్ల మల్లేశం, ధర్మారం మండలం కార్యకర్తలు స్వాతి, కవిత, నారాయణ, తిరుపతి పాల్గొన్నారు.

గోదావరిఖని : మాట్లాడుతున్న ఆర్జీ-1 ఉపాధ్యక్షుడు వడ్డెపల్లి శంకర్

రామగిరి : నల్లబ్యాడ్జీలు ధరిస్తున్న ఎస్ అండ్ పీసీ సిబ్బంది

లాభాల వాటాలో కోతపై గనుల్లో నిరసన

గోదావరిఖని, సెప్టెంబర్ 23: సింగరేణి సంస్థ లాభాల వాటాలో కోతకు నిరసనగా తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం అధ్యక్షుడు మిర్యాల రాజిరెడ్డి ఇచ్చిన నిరసన ఆర్జీ-1 ఏరియాలో ఏరియా టీబీజీకేఎస్ ఉపాధ్యాక్షుడు వడ్డెపల్లి శంకర్ ఆధ్వర్యంలో కార్మికులు నల్లబ్యాడ్జిలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. జీడీకే 1, 2, 2ఏ, 1 సీఎస్పీ, 11గని, ఓసీపీ 5, సివిల్ డిపార్ట్‌మెంట్, వర్క్‌షాప్, రీజినల్ అనలైటికల్ ల్యాబ్, జీఎం కార్యాలయంలో కార్మికులు, క్లారికల్ స్టాఫ్ నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఇక్కడ టీబీజీకేఎస్ అధికార ప్రతినిధి పర్లపల్లి రవి, సంయుక్త కార్యదర్శి చెల్పూరి సతీశ్, పిట్ సెక్రటరీ ఉప్పులేటి తిరుపతి, గడ్డి శ్రీనివాస్, మీస రాజు, ప్రసాద దేవేందర్, భాస్కర్, మహేశ్, కుమారస్వామి, నరేశ్, ప్రదీప్, జాడి వేణు, గుండేటి రమేశ్, శివ, జావారి శ్రీనివాస్,. జశ్వంత్, గోనె అనిల్, సుకుమార్, లంక శ్రీనివాస్, ప్రవీణ్, శేషు, రాజ్‌కుమార్, సుమన్, రాజేందర్, జనగామ మల్లేశ్, గోపి, రవీందర్, సత్యనారాయణ, మల్లారెడ్డి, తిరుపతి, శ్రీనివాస్, తదితరులు ఉన్నారు.

మోసగించడంలో కాంగ్రెస్ అగ్రగామి

బొగ్గు ఉత్పత్తి సాధనలో సింగరేణి కార్మికులు సరికొత్త రికార్డు నెలకొల్పగా, వారిని మోసగించడంలో రాష్ట్ర ప్రభుత్వం అగ్రస్థానంలో నిలిచిందని టీబీజీకేఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మాదాసి రామ్మూర్తి విమర్శించారు. గోదావరిఖని ప్రెస్‌క్లబ్‌లో సోమవారం ఆయన మాట్లాడారు. సింగరేణి కార్మికులకు సంస్కరణ పేరిట కాంగ్రెస్ పార్టీ నిండా ముంచిందన్నారు. కాంట్రాక్ట్ కార్మికులు గతం లో చేసిన సమ్మె సందర్భంగా యాజమాన్యానికి కార్మిక సంఘాలకు మధ్య కుదిరిన ఒప్పం దం మేరకు వారికి రూ. 5వేల లాభాల వాటా ఇస్తున్నారని ఇందులో ఎవరి గొప్పతనం లేదని ఆయన తేల్చి చెప్పారు. ఇక్కడ టీబీజీకేఎస్ రాష్ట్ర సీనియర్ ఉపాధ్యక్షుడు నూనె కొమురయ్య, కేంద్ర అధికార ప్రతినిధి పర్లపల్లి రవి, నాయకులు చల్ల రవీందర్‌రెడ్డి, పోలాడి శ్రీనివాసరావు, దూట శేషగిరి, మహిపతి రావు, నూతి రాజ్‌కుమార్ ఉన్నారు.

గనులపై ఆగ్రహ జ్వాల

యైటింక్లయిన్ కాలనీ,సెప్టెంబర్ 23: సింగరేణి కార్మికులకు 2023-24 వాస్తవ లాభాలను ప్రకటించకుండా, వాటాపై కోత విధించడంపై టీబీజీకేఎస్ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈమేరకు రామగుండం రీజియన్‌లోని అన్ని గనులు, డిపార్ట్‌మెంట్లపై టీబీజీకేఎస్ ఆధ్వర్యంలో సోమవారం నిరసనలు మిన్నంటాయి. ఆర్జీ-2 లో టీబీజీకేఎస్ ఉపాధ్యక్షుడు ఐలి శ్రీనివాస్ ఆధ్వర్యంలో నల్లబ్యాడ్జీలతో తెలిపారు. ఈ సందర్భంగా యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ మాదాసు రామ్మూర్తి మాట్లాడారు. గతంలో ఏ ప్రభుత్వం చేయని దుర్మార్గమైన పనిని సీఎం రేవంత్ రెడ్డి చేశారని మండిపడ్డారు. సింగరేణి కార్మిక వర్గాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం, గుర్తింపు కార్మిక సంఘం వైఖరితో కార్మికులు రూ.2లక్షల వరకు నష్టపోవాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ వైఖరికి నిరసనగా చేపట్టనున్న దిష్టిబొమ్మల దహనం, జీఎం కార్యాలయాల ముట్టడికి కార్మికుల తరలిరావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాయకులు ప్రభాకర్ రెడ్డి, సత్యం, చంద్రయ్య, శ్రీనివాసరెడ్డి, సురేందర్, తిరుపతి, వెంకటేశ్, శ్రీనివాస్, లింగారెడ్డి, కొమురయ్య, నరేశ్, శశాంక్, రాములు, కనకయ్య, సంపత్‌రెడ్డి పాల్గొన్నారు.

ఆర్జీ-3లో టీబీజీకేఎస్ నిరసన

రామగిరి, సెప్టెంబర్ 23: టీబీజీకేఎస్ పిలుపు మేరకు ఆర్జీ-3 ఏరియా ఓసీపీ-1, సైటాఫీసు, ఓసీపీ-1 బేస్ వర్క్‌షాపు, ప్రాజెక్టు కార్యాలయాల్లో నల్లబ్యాడ్జీలతో నిరసన ప్రదర్శనలు చేపట్టారు. ఆర్జీ-3 టీబీజీకేఎస్ ఉపాధ్యక్షుడు నాగెల్లి సాంబయ్య ఆధ్వర్యంలో ఉద్యోగులు నల్లబ్యాడ్జీలతో విధులకు హాజరయ్యారు. కార్యక్రమంలో డిప్యూటీ జనరల్ సెక్రెటరీ పింగిలి సంపత్, నాయకులు దేవ శ్రీనివాస్, ఇసంపల్లి రమేష్, పాశం శ్రీనివాస్ రెడ్డి, వివి గౌడ్, దాసరి మల్లేష్, వేముల రవిశంకర్, దేవరకొండ తిరుపతి, సందీప్, సురేష్, వెంకటేష్, మహేశ్, సదానందం, సందీప్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

కోల్‌సిటీ : కేక్ కట్ చేస్తున్న కార్పొరేటర్లు, బీఆర్ఎస్ నాయకులు

పాలకుర్తి : కేక్‌కట్ చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

అన్నదానాలు.. పండ్లు పంపిణీ

కోల్‌సిటీ, సెప్టెంబర్ 23: మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ జన్మదినం సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు సోమవారం పలు సేవా కార్యక్రమాలు చేపట్టారు. బీఆర్ఎస్ ఫైవింక్లయిన్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో గోదావరిఖని అమ్మ పరివార్ అనాథ పిల్లల ఆశ్రమంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంచిపెట్టారు. అనంతరం ఆశ్రమ పిల్లలకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా 12, 13 డివిజన్ల కార్పొరేటర్లు బొడ్డు రజిత రవీందర్, రాకం లత దామోదర్ మాట్లాడారు. పట్టణ అధ్యక్షుడు బొడ్డు రవీందర్, నాయకులు జేవీ రాజు, నారాయణదాసు మారుతి, మాజీ కార్పొరేటర్ బొబ్బిలి సతీశ్, జడ్సన్, వెంకన్న, మహేందర్ గౌడ్, రామరాజు, భాను, డిష్ రవి, గుడికందుల సతీష్, సంధ్య పాల్గొన్నారు. స్థానిక ఈశ్వర కృప వృద్ధాశ్రమంలో అనాథ వృద్ధులకు జ్యోతి గాంధీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పాకెట్ మనీ అందజేశారు. 37వ డివిజన్‌లోని అంగన్‌వాడీ కేంద్రానికి కూలర్ అందజేశారు. ఇక్కడ నాయకులు చెల్కలపల్లి శ్రీనివాస్, మహేందర్‌రెడ్డి, నీరటి శ్రీనివాస్, కొటంబాపు, ఉన్నారు.

జ్యోతినగర్, సెప్టెంబర్ 23: మూడో డివిజన్ న్యూపోరట్‌పల్లి ప్రభుత్వ పాఠశాలలో కార్పొరేటర్ కుమ్మరి శ్రీనివాస్ విద్యార్థులకు నోట్‌బుక్స్ పంపిణీ చేశారు. స్థానిక సాయి సేవాసమితిలో బీఆర్ఎస్ నాయకులు అన్నదానం నిర్వహించారు. ఇక్కడ బుర్ర శంకర్‌గౌడ్, ఈదునూరి పర్వతాలు, ఈదునూరి శంకర్, దారి ఆనంద్, గుండేటి కిషోర్, రాంపెల్లి శ్రీనివాస్, కమలాకర్, ఎస్‌కే రియాజ్, దాసారపు వేణు, సోమిడి వేణు, శేఖర్, కరుణాకర్ ఉన్నారు. రామగుండంలోని తబితా ఆశ్రమంలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు బొడ్డుపల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో కేక్‌కట్ చేసి చిన్నారులకు స్వీట్లు పంపిణీ చేశారు.నాయకులు ఇసంపల్లి తిరుపతి, అత్తరుద్దీన్, బదావత్ సారయ్య, వేణుగోపాల్, నిమ్మరాజుల సాగర్, కత్తెరమల్ల న ర్సింగ్, ఇంతియాజ్, హామీద్‌పాషా, నయీం పాషా, మల్లేశ్, కుమారస్వామి, శ్రీనివాస్, నవీన్, మల్లేశ్, సారయ్య నాయక్, రాజు, రాంబాబు నాయక్ ఉన్నారు.

ఫర్టిలైజర్‌సిటీ, సెప్టెంబర్ 23: బీఆర్ఎస్ లక్ష్మీనగర్ అధ్యక్షుడు నూతి తిరుపతి, మహిళా నాయకురాలు ముద్దసాని సంధ్యారెడ్డి ఆధ్వర్యంలో గోదావరిఖని ప్రభుత్వ దవాఖానలో పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు. తిలక్‌నగర్ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో న్యూఅశోక్ టాకీస్ వద్ద పేదలకు అన్నదానం చేశారు. గంగానగర్ అధ్యక్షుడు అచ్చెవేణు ఆధ్వర్యంలో పోచమ్మ దేవాలయం వద్ద అన్నదానం చేశారు. ఇక్కడ కార్పొరేటర్లు బొడ్డు రజిత, రాకం లతదామోదర్, పాముకుంట్ల భాస్కర్, నాయకులు జేవీ రాజు, నారాయణదాసు మారుతి, బొబ్బిలి సతీశ్, మాదాసు రామమూర్తి, పర్లపల్లి రవి, అడప శ్రీనివాస్, చల్లా రవీందర్‌రెడ్డి, కౌటం బాబు, నీరటి ఎనివాస్, తోకల రమేశ్, సట్టు శ్రీనివాస్, యాసర్ల తిమోతి, పోలాడి శ్రీనివాస్, రావు బోయిని రాజశేఖర్, ఇరుగరాళ్ల శ్రావణ్, కర్రి ఓదెలు, సాయికృష్ణ,నాగరాజు, జడ్సన్, వెంకన్న, రామరాజు భానుప్రసాద్, మహేందర్, కనుకయ్య, నరసింహారెడ్డి, శ్రీకాంత్‌గౌడ్, పద్మ, స్వప్న ఉన్నారు.

జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడి జన్మదిన వేడుకలు

పాలకుర్తి, సెప్టెంబర్23: బసంత్‌నగర్ కేశోరాం సిమెంట్ కర్మాగారం ఎదుట మాజీ ఎమ్మెల్యే, జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు కోరుకంటిచందర్ జన్మదిన వేడుకలు జరిగాయి. మండల అధికార ప్రతినిధి ముల్కల కొమురయ్య ఆధ్వర్యంలో కేక్‌కట్ చేసి, స్వీట్లు , పండ్లు పంపిణీచేశారు.కార్యక్రమంలో ముల్కలకొమురయ్యతోపాటు, బీఆర్ఎస్ నాయకులు బండి శ్రీనివాస్ గౌడ్, కొమురయ్య, నర్సయ్య, రమేశ్ పాల్గొన్నారు.

పండ్లు పంపిణీ

యైటింక్లయిన్ కాలనీ,సెప్టెంబర్ 23: యైటింక్లయిన్‌లో బీఆర్ఎస్ నాయకులు చందర్ జన్మదిన వేడుకలు నిర్వహించారు. 18వ డివిజన్ అల్లూరులోని ఆరోగ్య కేంద్రంలో పేషెంట్లకు పండ్లు పంపిణీ చేశారు. ఇక్కడ కార్పొరేటర్ మండల కిషన్ రెడ్డి, నాయకులు పులి రాకేశ్, విజయ చంద్రశేఖర్, కొత్వాల రాజయ్య, శంకర్, తమ్మనవేని కుమార్, అనిల్ పాల్గొన్నారు.

మంథని కమిషనర్ సీడీఎంఏకు సరెండర్

మంథని, సెప్టెంబర్ 23: మంథని మున్సిపల్ ఇన్‌చార్జి కమిషనర్ గుట్టల మల్లికార్జున స్వామిని కమిషనర్ అండ్ డైరెక్టర్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్(సీడీఎంఏ) హైదరాబాద్ కార్యాలయానికి సరెండర్ చేస్తూ కలెక్టర్ కోయ శ్రీహర్ష సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. బొల్లారం మున్సిపల్ మేనేజర్‌గా విధులు నిర్వహిస్తున్న గుట్టల మల్లికార్జున స్వామిని 2023 డిసెంబర్ 18న మంథని ఇన్‌చార్జి మున్సిపల్ కమిషనర్‌గా నియమించారు. మున్సిపల్ పాలకవర్గం, కమిషనర్‌కు సమన్వయ లోపాలు, మున్సిపల్ పరిధిలో చర్చనీయాంశంగా మారిన అక్రమ దందాలపై ఇటీవల చోటు చేసుకున్న రాజకీయ పరిణామాల నేపథ్యంలో ఆయనను సరెండర్ చేసినట్లు సమాచారం.

అద్దె ఖరారు

పెద్దపల్లి, సెప్టెంబర్9: పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్ యార్డు ఆవరణలో నిర్మించిన 15 వాణిజ్య షటర్లకు బహిరంగా వేలం ద్వారా అద్దె ఖరారు చేసినట్లు మార్కెట్ కమిటీ ఉన్నత శ్రేణి కార్యదర్శి దేవరాజు పృథ్వీరాజ్, తెలిపారు. సోమవారం మార్కెట్ కమిటీ కార్యాలయంలో వరంగల్ రీజినల్ డిప్యూటీ డైరెక్టర్ వీ ప్రద్మావతి, డీఎంవో పీ ప్రవీణ్ కుమార్ సమక్షంలో బహిరంగా వేలం నిర్వహించారు. రిజర్వేషన్ ప్రకారం 15 షటర్లలో ఎస్సీలకు 2, ఎస్టీలకు 1, బీసీలకు 4, జనరల్‌కు 8 కేటాయించారు. 41 మంది వేలంలో పాల్గొన్నారు. గరిష్టంగా రూ. 26, 500, కనిష్టంగా రూ. 19,200 పలికినట్ల అధికారులు వెల్లడించారు. కార్యక్రమంలో గ్రేడ్ సెక్రటరీ సతీశ్, సూపర్‌వైజర్ ప్రేమ్‌కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రతిభను వెలికి తీసేందుకే కళా ఉత్సవ్ పోటీలు

పెద్దపల్లి కమాన్, సెప్టెంబర్ 23 : విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసేందుకే కళా ఉత్సవ్ పోటీలు నిర్వహిస్తున్నట్లు డీఈవో (ఎఫ్ఏసీ) జనార్దన్ రావు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో నైపుణ్యం ఉన్న విద్యార్థులను ప్రోత్సహించేందుకు ఎన్సీఈఆర్టీ (ఢిల్లీ), రాష్ట్ర సమగ్ర శిక్షా అభియాన్ ఆధ్వర్యంలో కళా ఉత్సవ్-2024 వేదికగా స్వర సంగీతం (గానం), వాయిద్య సంగీతం, నృత్యం, థియేటర్ (నాటకం), దృశ్యకళ, సంప్రదాయక కథ చెప్పడం వంటి అంశాలపై పోటీలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఉప అంశాలుగా జానపద, క్లాసికల్, నృత్యాలు, సంగీతం, హిందుస్తానీ, కర్ణాటక జానపద, చిత్రలేఖనం, శిల్పకళ, నాటకం, సంప్రదాయ కథలు ప్రదర్శించేందుకు వీలుంటుందని వివరించారు. జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థల్లో 9నుంచి ఇంటర్మీడియెట్ ద్వితీయ సంవత్సరం చదివే విద్యార్థులు పాల్గొనవచ్చన్నారు. ఈ నెల 25,26 తేదీల్లో మండల స్థాయిలో పోటీలు ఉంటాయని తెలిపారు. 27, 28 తేదీల్లో జిల్లా స్థాయిలో పోటీలు ఉంటాయని వివరించారు. అక్టోబర్‌లో రాష్ట్ర స్థాయి, నవంబర్‌లో జాతీయ స్థాయి పోటీలు ఉంటాయని వెల్లడించారు. విద్యార్థులు పోటీల్లో పాల్గొనేలా ప్రధానోపాధ్యాయులు, ప్రిన్సిపాళ్లు ప్రోత్సహించాలని డీఈవో సూచించారు.

దరఖాస్తుల ఆహ్వానం

పెద్దపల్లి కమాన్, సెప్టెంబర్ 23 : జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ కళాశాలల్లో 2024-25 విద్యా సంవత్సరంలో మిగిలి ఉన్న సీట్ల భర్తీకి వాక్ ఇన్ ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్/కన్వీనర్ బుసిరెడ్డి వెంకట్‌రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులు ఈ నెల 28న ఉద యం 11 గంటల లోపు ఆన్‌లైన్ iti.tel an gana.gov.in వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ముందు విడుతల్లో దరఖాస్తు చేస్తున్న అభ్యర్థులు ఆప్షన్స్ ఎంచుకొని నేరుగా ఒరిజినల్ సర్టిఫికెట్లతో, అలాగే కొత్తగా దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు అప్లికేషన్ ఫామ్, ఒరిజినల్ సర్టిఫికెట్లతో ఈ నెల 25 నుంచి 28 వరకు ప్రతి రోజు ఉదయం 11 గంటల్లోపు పెద్దపల్లి ప్రభుత్వ ఐటీఐ కళాశాలలో హాజరుకావాలని సూచించారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

మిస్సింగ్ కేసు నమోదు

జ్యోతినగర్, సెప్టెంబర్ 23: ఎన్టీపీసీ పీకే రామయ్యకాలనీకి చెందిన కలవేన శ్యామల కనిపించడం లేదని ఆమె తండ్రి రాజకొమురయ్య ఫిర్యాదు మేరకు సోమవారం ఎన్టీపీసీ పోలీస్టేషన్‌లో మిస్సింగ్ కేసునమోదైంది. ఎస్ఐ కే సతీశ్ తెలిపిన వివరాల ప్రకారం శ్యామలకు భర్త సంతోష్ కుమార్‌తో మధ్య కొన్ని నెలలుగా గొడవలు జరుగుతుండగా విడివిడిగా ఉంటున్నారు. సోమవారం సంతోష్ భార్య శ్యామల వద్దకు వెళ్లగా ఇద్దరి మధ్య గొడవ జరిగింది. దీంతో శ్యామల ఎవరికి చెప్పకుండా ఇంట్లో నుంచి బయటకు వెళ్లిపోయింది ఆచూకీ దొరక్కపోవడంతో తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు.

పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలి

రామగిరి, సెప్టెంబర్ 23: పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సింగరేణి ఆర్జీ-3 జీఎం సుధాకర్ రావు సూచించారు. ఆర్జీ-3, ఏపీఏ ఏరియాలోని సెంటినరీకాలనీ సింగరేణి పార్కులో సోమవారం స్వచ్ఛతా హీ స్పెషల్ క్యాంపెయిన్ 4.0లో భాగంగా 75 రకాల పండ్ల మొక్కలు నాటారు. కార్యక్రమంలో కార్మిక సంఘాల నాయకులు రామచంద్రారెడ్డి, కోట రవీందర్, ఎస్వోటు జీఎం రఘుపతి, శ్రీనివాసులు, రాజారెడ్డి, రాజశేఖర్, సత్యనారాయణ, ఐలయ్య, రాజేంద్రప్రసాద్, కల్యాణ్, రాజేశ్వరి, గుర్రం శ్రీహరి, రాజేశం, అధికారులు పాల్గొన్నారు.

పెద్దపల్లి, సెప్టెంబర్23: పట్టణంలోని మినీ ట్యాంక్ బండ్ (ఎల్లమ్మ గుండమ్మ) చెరువు వద్ద మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో శ్రమదానం చేశారు. మినీ ట్యాంక్ బండ్ పై చెత్త, ప్లాస్టిక్ కవర్లను ఏరివేసి, మొక్కలు నాటారు. ప్రగతి నగర్, కిషన్ బాగ్ హిందూ శ్మశానవాటికలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేశ్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

పెద్దపల్లి కమాన్, సెప్టెంబర్ 23 : పెద్దపల్లి ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఎన్ఎస్ఎస్ వలంటీర్లు కళాశాల ఆవరణలోని పిచ్చి మొక్కలు తొలగించి, వ్యర్థాలను ఏరిపారేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మైత్రేయి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ అధికారి డీ నరహరి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఫర్టిలైజర్‌సిటీ, సెప్టెంబర్ 23: రామగుండం ట్రాఫిక్ పోలీస్టేషన్ ఆవరణలో సోమవారం స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమం నిర్వహించారు. ట్రాఫిక్ పోలీస్ అధికారులు, సిబ్బంది కలిసి స్టేషన్ ఆవరణలో పిచ్చి మొక్కలు, చెత్తాచెదారం తొలగించారు. ఇక్కడ ట్రాఫిక్ సీఐ రాజేంద్రప్రసాద్, ఏఎస్ఐ మల్లేశం, నగరపాలక సంస్థ హెల్త్ అసిస్టెంట్ సునీల్ రాథోడ్, ఎన్విరాన్‌మెంట్ ఇంజినీర్ మధుకర్, ఎంఐఎస్ ఆపరేటర్ శ్రీకాంత్, పారిశుధ్య సిబ్బంది ఉన్నారు.

స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌లో ట్రీ ప్లాంటేషన్

గోదావరిఖని, సెప్టెంబర్ 23: స్వచ్ఛతా స్పెషల్ క్యాంపెయిన్ 4.0లో భాగంగా ఆర్జీ-1 ఆధ్వర్యంలో తిలక్‌నగర్‌లోని స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ ఆవరణలో ట్రీ ప్లాంటేషన్ చేపట్టారు. హైదరాబాద్ సౌత్‌జోన్ డీడీఎంఎస్ వెంకన్న బానోత్ మొక్క నాటి ప్లాంటేషన్‌ను ప్రారంభించారు. ఇక్కడ ఆర్జీ-1 జీఎం లలిత్‌కుమార్, ఎస్ఓటూ జీఎం రామ్మోహన్, ఏఐటీయూసీ జీఎం కార్యాలయ ఇన్‌చార్జి రాజు, ఏరియా ఇంజినీర్ దాసరి వెంకటేశ్వర్‌రావు, ప్రాజెక్టు ఆఫీసర్ చంద్రశేఖర్, ఎన్విరాన్‌మెంట్ అధికారి ఆంజనేయప్రసాద్, పర్సనల్ మేనేజర్ రవీందర్‌రెడ్డి, సీనియన్ పీఓ హన్మంతరావు, అధికారులు వరప్రసాద్, రమేశ్, మోహన్‌రావు, దినిల్, అశోక్‌రావు, లక్ష్మీనారాయణ, వీరారెడ్డి ఉన్నారు.

వకీల్‌పల్లి గని పిట్ కమిటీ

యైటింక్లయిన్ కాలనీ,సెప్టెంబర్ 23: ఆర్జీ-2 పరిధిలోని వకీల్‌పల్లి గని పిట్ కమిటీని సోమవారం ఎన్నుకున్నారు. ఈ మేరకు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంద నరసింహారావు నూతన కమిటీని గని మేనేజర్‌కు పరిచయం చేశారు. కాగా పిట్ కమిటీ సెక్రెటరీగా కే.శ్రావణి, అసిస్టెంట్ పిట్ సెక్రెటరీగా బాలకృష్ణ, ఇన్‌చార్జిగా సంపత్, జగదీశ్, ప్రేమ్, సాయికుమార్, 17 మంది యువ కార్మికులతో నూతన కమిటీని ఎన్నుకున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఉల్లి మొగిలి, వినయ్, ప్రవీణ్‌కుమార్, నరసింహ, రమేశ్ పాల్గొన్నారు.

గీత కార్మికుడికి గాయాలు

ఎలిగేడు, సెప్టెంబర్ 23 : ముప్పిరితోటకు చెందిన గీత కార్మికుడు రంగు కొమురయ్యగౌడ్‌కు తీవ్రగాయాలయ్యాయి. కల్లు గీయడానికి తాటిచెట్టుపైకి ఎక్కి దిగుతున్న క్రమంలో ప్రమాదవశాత్తు కాలు జారి కింద పడిపోయాడు. కొమురయ్య తల, కాళ్లు, చేతులకు గాయాలయ్యాయి. చికిత్స కోసం కరీంనగర్‌లోని ప్రభుత్వ దవాఖానకు తరలించారు.

నరసింహాచార్యకు 'అర్చకరత్న' బిరుదు

నరసంహాచార్యను సన్మానిస్తున్న అర్చకులు

ఓదెల, సెప్టెంబర్ 23: ఓదెల మల్లికార్జునస్వామి దేవస్థానంలోని శ్రీరామాలయ అర్చకుడు ఆరుట్ల నరసింహాచార్యకు 'అర్చకరత్న' బిరుదును తిరుమల, శ్రీకాళహస్తి దేవస్థానం ప్రధాన అర్చకులు ప్రదానం చేశారు. తిరుపతిలో జరిగిన వైదిక జ్యోతిష్య సమ్మేళనంలో నరసింహాచార్యకు బిరుదును ప్రదానం చేశారు. కార్యక్రమంలో టీటీడీ ప్రధాన అర్చకుడు వేణుగోపాల దీక్షితులు, శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం ప్రధాన అర్చకుడు సంబంధం గురుకుల్, అర్చక ప్రముఖులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నరసింహాచార్యను ఆలయ ఉద్యోగులు, అర్చకులు అభినందించారు.

రోగులకు మెరుగైన సేవలు అందించాలి

ఫర్టిలైజర్‌సిటీ, సెప్టెంబర్ 23: వైద్యులు ఓపికగా, సంయమనం పాటిస్తూ రోగులకు మెరుగైన సేవలు అందించాలని రామగుండం నగరపాలక సంస్థ మేయర్ డాక్టర్ అనిల్‌కుమార్ అన్నారు. ప్రభుత్వ దవాఖానలో అభివృద్ధి కమిటీ సొసైటీ మెంబర్‌గా మేయర్ వైద్యులతో సమావేశమై మాట్లాడారు. వైద్యులు అనధికారికంగా విధులకు గైర్హాజరు కావడం, పనివేళల్లో అందుబాటులో లేకపోవడం లాంటి ఫిర్యాదులు వస్తున్నాయన్నారు. ఎనిమిది విభాగాలకు సంబంధించి కేవలం మూడు విభాగాల అధిపతులు మాత్రమే సమావేశానికి హాజరు కావడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. దవాఖానలో కాంట్రాక్ట్ వైద్యులుగా సేవలందించడానికి ఎవరూ ముందుకు రాకపోవడంతో పనిభారంతో ఇబ్బంది పడుతున్నట్లు సహాయక, సహచర ప్రొఫెసర్లు మేయర్ దృష్టికి తీసుకువచ్చారు. ఈ విషయమై మేయర్ రామగుండం ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్, ఆరోగ్యశాఖ మంత్రి దృష్టికి తీసుకువెళ్లనున్నట్లు తెలిపారు. సూపరింటెండెంట్ దయాళ్‌సింగ్, వివిధ విభాగాల అధిపతులు ఎ అశోక్, ఆర్ అరుణ, శిరోమణి, ఆర్ఎంఓలు రేణుక, చంద్రశేఖర్, అశోక్‌కుమార్, అప్పారావు, ప్రొఫెసర్లు ఉన్నారు.

స్కౌట్ అండ్ గైడ్ టెస్టింగ్ క్యాంపు సందర్శన

ఫర్టిలైజర్‌సిటీ, సెప్టెంబర్ 23: శారదనగర్ శ్రీ సరస్వతీ శిశుమందిర్‌లో ఈనెల 19 నుంచి నిర్వహిస్తున్న పెద్దపల్లి జిల్లా తృతీయ సోపాన్ స్కౌట్‌అండ్ గైడ్ టెస్టింగ్ క్యాంపును రామగుండం ఎంఈవో ఆరెపల్లి రాజయ్య సోమవారం సందర్శించారు. స్కౌట్ అండ్ గైడ్స్ ద్వారా చిన్నారులకు సేవాభావం అలవడుతుందన్నారు. ఇక్కడ స్కౌట్ అండ్ గైడ్ సెక్రటరీ జ్యోతి, సిబ్బంది ప్రమోదిని, అమరజ్యోతి, వెంకటలక్ష్మి, భరతమాత, స్కౌట్ లీడర్ ఆఫ్ కోర్స్ సాయి నిరంజన్, మాస్టర్స్, విద్యార్థులు ఉన్నారు.

జాతీయ అవార్డుకు దినేశ్

కోల్‌సిటీ, సెప్టెంబర్ 23: గోదావరిఖనికి చెందిన సామాజిక కార్యకర్త మద్దెల దినేశ్ జాతీయ స్థాయి 'బెస్ట్ సర్వీస్ ఫర్ సొసైటీ' అవార్డుకు ఎంపికయ్యారు. వివిధ రంగాల్లో విశిష్ట సేవలందించే వారిని గుర్తించి బహుజన సాహిత్య అకాడమీ జాతీయ స్థాయిలో ఉత్తమ సేవా పురస్కారాలకు ఎంపిక చేస్తున్నది. ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ తరపున చేయూత అందిస్తున్న మద్దెల దినేశ్‌కు అక్టోబర్ 6న తిరుపతిలో జరిగే సదస్సులో జాతీయ స్థాయి అవార్డు అందజేస్తున్నట్లు అకాడమీ అధ్యక్షుడు నల్లా రాధాకృష్ణ తెలిపారు. ఈ అవార్డుకు ఎంపిక చేసిన సంస్థకు దినేశ్ కృతజ్ఞతలు తెలిపారు. దినేశ్‌ను స్వచ్ఛంద సంఘాల ఐక్య వేదిక ప్రతినిధులు గోలివాడ చంద్రకళ, మంచికట్ల దయాకర్, జక్కని శ్రీలత నేత, రమేశ్, నసీమా, శ్రీదేవి, శిరీష, సుజాత, రమాదేవి అభినందించారు.

యువతి వివాహానికి సాయం

పాలకుర్తి, సెప్టెంబర్23: బసంత్‌నగర్‌కు చెందిన తల్లితండ్రి లేని నిరుపేద యువతి ఫర్హీన్ వివాహానికి పెద్దపల్లి లయన్స్‌క్లబ్ ఎంజేఎఫ్ సభ్యులు సోమవారం రూ.68800 సాయం అందజేశారు. ఫర్హీన్‌కు తల్లితండ్రులు లేరు . లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు సయ్యద్ వజహాతుల్లా అయాజ్‌కు తెలియడంతో విరాళాలు అందజేశారు. ఫర్హీన్ అమ్మమ్మకు రూ.68800 అందజేశారు. కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ సభ్యులు వేల్పులరమేష్, బొడకుంట రాంకిషన్, మీసాల సత్యనారాయణ, సాదుల వెంకటేశ్వర్లు, బెల్లంకొండ జైపాల్‌రెడ్డి, ఆరెపల్లి కుమార్ పాల్గొన్నారు.

బాపూజీ జయంతి వేడుకలకు తరలిరావాలి

కోల్‌సిటీ, సెప్టెంబర్ 23: స్వాతంత్ర్య సమరయోధుడు, తొలి తెలంగాణ ఉద్యమ నాయకుడు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతిని పురస్కరించుకొని ఈనెల 27న పద్మశాలీ సేవా సంఘం ఆధ్వర్యంలో నిర్వహించే వేడుకలకు పద్మశాలీ కులస్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని ఆ సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు చిప్ప రాజేశం, ఆడెపు శంకర్ ప్రకటనలో కోరారు. నగరంలోని మార్కండేయ కాలనీ జంక్షన్ వద్ద గల బాపూజీ విగ్రహం వద్ద ఉదయం 9 గంటలకు జయంతి వేడుకలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

విద్యార్థులకు ఎయిడ్స్‌పై అవగాహన

జ్యోతినగర్(రామగుండం), సెప్టెంబర్ 23: రామగుండంలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో సోమవారం హెచ్ఐవీ ఎయిడ్స్‌పై అవగాహన కార్యక్రమం జరిగింది. హెచ్ఐవీ వ్యాధి వ్యాప్తి గురించి ఐసీటీసీ సిబ్బంది విద్యార్థులకు వివరించారు. ఇక్కడ కళాశాల ప్రిన్సిపాల్ సిహెచ్ మోహన్, ఐసీటీసీ కౌన్సిలర్ రవి, మధుసూదన్, తదితరులు ఉన్నారు.

బీజేపీ సభ్యత్వ నమోదు

పాలకుర్తి, సెప్టెంబర్23: కుక్కలగూడూర్‌లో సోమవారం బీజేపీ సభ్యత్వ నమోదును పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి కందుల సంధ్యారాణి ఆధ్వర్యంలో చేపట్టారు. పలువురు యువకులు బీజేపీ సభ్యత్వాలు తీసుకున్నారు. కార్యక్రమంలో పిడుగు కృష్ణ కోడూరి శంకరయ్య, గోపు నరేశ్, మేడం రాజు, ఊర వెంకటేశ్, పత్తిపాక సుధాకర్, మెండ అంజి, రంజీత్, హరీశ్, మడ్డిశ్రీను, ఎనగందుల గాంధీ, కోడూరు బాపన్న పాల్గొన్నారు.

కాంగ్రెస్‌పై ఆరోపణలు సరికాదు

మంథని, సెప్టెంబర్ 23: బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీ మీద ఆరోపణలు చేయడం సరికాదని ఆ పార్టీ మండలాధ్యక్షుడు ఐయిలి ప్రసాద్ అన్నారు. మంథనిలో ప్రెస్ క్లబ్‌లో సోమవారం ఆయన మాట్లాడారు. ఇనుముల సతీశ్ తప్పు చేస్తే బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీపై రాద్ధాంతం చేయడం సరికాదన్నారు. చట్టం ఎవరికీ చుట్టం కాదని, ఇనుముల సతీష్ తప్పు చేశాడనే అతనిపై కేసులు నమోదవుతున్నాయన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పోలు శివ, నూకల బానయ్య, మంథని సత్యం, నర్సింగారావు, ప్రవీణ్, పాల్గొన్నారు.

మంత్రిని కలిసిన నాయకులు

ముత్తారం, సెప్టెంబర్ 23: అడవి శ్రీరాంపూర్‌ను ఇంటింటికీ ఇంటర్నెట్ పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేసినందుకు కాంగ్రెస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. సోమవారం హైదరాబాద్‌లో రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖల మంత్రి డీ శ్రీధర్ బాబును కలిశారు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ మంత్రిని సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. ఇక్కడ మాజీ ఎంపీటీసీ గీతారాణి ఉన్నారు.